# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 313
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
సెప్టెంబర్ 25, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


## మంత్రి కొండా సురేఖతో రంగనాథ్ భేటీ



8లో..

- బతుకమ్మ కుంట పునరుద్ధరణపై కితాబు
- ఎండోమెంటు భూముల పరిరక్షణకు హైడ్రా సాయం కావాలన్న మంత్రి



# 2 రోజులు.. దంచుడే.. దంచుడు

వివరాలు 2లో..

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో అతి భారీ వర్షాలు
- ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- కొనసాగుతున్న అల్పపీడనం
- వాయుగుండంగా మారే ఛాన్స్
- అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల హెచ్చరిక

ఉమ్మడి వరంగల్ జాల్లాల్లో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనంతో గురువారం ఉదయం నుంచే ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. అయితే ఉపరితల ఆవర్తనం బలపడి ఇప్పటికే అల్పపీడనంగా మారిందని.. రేపు అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో ఈ నెల 25, 26 తేదీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు తెలంగాణలోని మరికొన్ని జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉన్నందున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారు వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

## సీపీఐ జాతీయ సమితి సభ్యుడిగా శ్రీనివాసరావు



- మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నిక

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి సభ్యులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మరోసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు చండీగఢ్ లో జరుగుతున్న 25వ సీపీఐ జాతీయ మహాసభలలో ఆయన మూడో సారి ఏకగ్రీవంగా జాతీయ కౌన్సిల్ కు నియమితులయ్యారు. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నిర్మాణ బాధ్యులుగా, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పని చేస్తున్నారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావుకు సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాసంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. **- వరంగల్ వాయిస్, హనుమకొండ**



8లో..

## ప్రభుత్వ భూమి కబ్జా

- ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకున్న తహసీల్దార్
- నోటీసులు జారీ చేయనున్న అధికారులు



8లో..

## మహాలక్ష్మిగా అమ్మవారు

- నాలుగో రోజుకు చేరిన శరన్నవరాత్రోత్సవాలు
- శంకరమఠంలో మహా మృత్యుంజయ హోమం



# రెండు రోజులు.. దంచుడే.. దంచుడు

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో అతి భారీ వర్షాలు
- ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- కొనసాగుతున్న అల్పపీడనం
- వాయుగుండంగా మారే చాన్స్
- అప్రమత్తంగా ఉండాలంటూ అధికారుల హెచ్చరిక

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం గురువారం అల్పపీడనంగా మారిందని, ఇది పశ్చిమ దిశగా కదులుతూ ఈ నెల 26న వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలకు అనుకుని వాయుగుండంగా మారే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ వాయుగుండం 27వ తేదీ నాటికి దక్షిణ ఒడిశా, ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలను దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.



### 11 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..

వాయుగుండం ప్రభావంతో వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, నిర్మల్, కొమరం భీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో ఆయా ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల కరీంనగర్, జనగాం, యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలో భారీ వర్షాల పడే అవకాశం ఉన్నందున ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే హైదరాబాద్ లో గురువారం తెలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్థాయని, సెప్టెంబర్ 26న భారీ వర్షం కురిసే అవకాశం ఉందిని పేర్కొంది.

### 33 జిల్లాల్లో వర్షాలు..

సెప్టెంబర్ 26, 27 తేదీల్లో రాష్ట్రంలోని 15 జిల్లాలకు అతి భారీ వర్షాలు, 18 జిల్లాలకు భారీ వర్ష సూచన హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, మహబూబాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అతి భారీవర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. మిగిలిన అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అయితే భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటికి రాకూడదని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. లొతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను తప్పక పాటించాలన్నారు.



# మృతుల కుటుంబాలకు చేయూత

☐ కో-ఆపరేటివ్ సొసైటీ చెక్కులు అందించిన ఎంపీ కడియం కావ్య

**వరంగల్ వాయిస్, సుబేదారి :** హనుమకొండ పోస్టల్ డివిజన్ గ్రామీణ తపాలా ఉద్యోగుల పరపతి సంఘం ఆధ్వర్యంలో మృతి చెందిన సభ్యులకు ఆర్థిక సాయం కింద రూ.50వేల చెక్కును వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, సొసైటీ అధ్యక్షులు బొద్దున వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు. ఎక్సైజ్ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం పస్రా సబ్ ఆఫీసు పరిధిలోని జీడీఎస్ పరపతి సంఘ సభ్యులు కె.రత్నకుమారి, ఊకే బుచ్చయ్య కుటుంబ సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల వెల్ఫేర్, సంక్షేమం లక్ష్యంగా తమ సొసైటీ నెలకొల్పడం జరిగిందని సొసైటీ అధ్యక్షులు బొద్దున వెంకటేశ్వర్లు చెప్పారు. ఈ దసరా పండుగ నుంచి లోన్ సౌకర్యాన్ని లక్ష రూపాయలకు పెంచడంతోపాటు ప్రతి సభ్యుడికి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ లోని కొత్త సభ్యులకు సభ్యత్వ అవకాశాన్ని కల్పించాలని కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ అవకాశాన్ని డివిజన్ లోని గ్రామీణ తపాలా ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సొసైటీ చేస్తున్న సంక్షేమ కార్యకలాపాలను ఎంపీ కడియం కడియం కావ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మర్రి కొమరారెడ్డి, డైరెక్టర్లు పెరుమామిళ్ల తిరుపతి, ఎం.మనోహర్, బి.వెంకటేష్, బాపూజీ, పిట్టల అశోక్, చాడ జైహింద్ రెడ్డి, పి.శ్రీలత, ఎండి అజీం, ఎండి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగంపై జీఎస్టీ రద్దు చేయాలి

◆ రాష్ట్రపతికి ఎమ్మెల్సీ రమణ లేఖ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చేనేత రంగంపై విధించిన జీఎస్టీని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ శాసన మండలి సభ్యుడు ఎల్.రమణ కోరారు. ఈ మేరకు గురువారం భారత రాష్ట్రపతికి ఆయన లేఖ రాశారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను తన లేఖలో వివరించారు. 2017లో ముడి సరుకులపై విధించిన 5 శాతం జీఎస్టీ, ఇప్పుడు చేనేత ఉత్పత్తులపై పెంచిన 18 శాతం జీఎస్టీతో లక్షలాది చేనేత కుటుంబాల జీవనోపాధి దెబ్బతిందని ఆయన పేర్కొన్నారు. ఈ పన్ను పెంపు నిర్ణయం చేనేత కార్మికులతో సంప్రదింపులు లేకుండానే జరిగిందని, ఇది వారి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేత రంగం భారతీయ సంస్కృతికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైనదిగా అభివర్ణించారు. ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు రద్దు, ఖాదీకి ఉన్న పన్ను మినహాయింపు చేనేతకు లేకపోవడం వంటి అంశాలను ఆయన తన లేఖలో ప్రస్తావించారు. చేనేత ఉత్పత్తులు, ముడి సరుకులపై జీరో జీఎస్టీనీ అమలు చేయాలని, చేనేత సంబంధించిన నిర్ణయాలు తీసుకునేప్పుడు కార్మికులను భాగస్వాములను చేయాలని, హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలని రమణ రాష్ట్రపతిని అభ్యర్థించారు. ఈ అంశాలపై రాష్ట్రపతి తక్షణమే జోక్యం చేసుకుని, వేలాది కుటుంబాలను రక్షించాలని రమణ విజ్ఞప్తి చేశారు.




# అర్చకుడి తొలగింపు

☐ వరంగల్ వాయిస్ కథనానికి స్పందన

దామెర మండలంలోని దుర్గంపేట గ్రామ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడు వినయ్ కుమార్ ను దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తొలగించారు. పూజలే తెలియని వినయ్ కుమార్ అర్చకుడిగా కొనసాగడాన్ని గ్రామస్తులు వ్యతిరేకంచారు. దీపం, ధూపం, నైవేద్యం స్వాహాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ధూపం, దీపం, నైవేద్యం స్వాహా పేరిట వరంగల్ వాయిస్ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి దేవాదాయ శాఖ అధికారులు స్పందించారు. స్థానిక ఎమ్మెల్యే రూపూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో వినయ్ కుమార్ ను తొలగించారు. ఆయన స్థానంలో సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకుడిగా తూపు రాణి శ్రీనివాస్ ఆచార్యులను నియమించాలని కోరుతూ ఎండోమెంట్ కమిషనర్ కి ఎమ్మెల్యే లేఖ రాశారు. ఈ మేరకు తూపు రాణి శ్రీనివాస్ ఆచార్యులు ప్రధాన అర్చకులుగా నియమితులయ్యారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

– వరంగల్ వాయిస్, దామెర

# రైల్వే ఉద్యోగులకు కొత్త పథకాలు

- ఎస్ సీఆర్ఈసీసీఎస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి
- ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంపు
- ఒకే లోన్ విధానం అమలుపై దృష్టి




**వరంగల్ వాయిస్, కాజీపేట:** సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ (ఎస్సీఆర్సీసీఎస్) ఆధ్వర్యంలో గురువారం కాజీపేటలో 11వ డెలిగేట్స్ సమావేశం జరిగింది. నామినేటెడ్ డైరెక్టర్ దేవులపల్లి రాఘవేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సొసైటీ ప్రెసిడెంట్ డా.చిలుకు స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో సుమారు 2,900 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. గత 18 నెలల క్రితం ఎన్నికల తర్వాత ఏర్పడిన కొత్త కమిటీ సభ్యులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తోందని అన్నారు. కాజీపేటలో ప్రత్యేకంగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా సభ్యుల నుంచి ప్రధాన సమస్యలు, సూచనలు సేకరించామని తెలిపారు. ఈ నెల 26న సికింద్రాబాద్‌లోని ఎస్సీఆర్సీసీఎస్ సొసైటీ కార్యాలయంలో జరిగే డైరెక్టర్ల సమావేశంలో కొత్త పథకాలకు రూపకల్పన చేస్తామని చిలుకు స్వామి ప్రకటించారు. ఇందులో భాగంగా ప్రవేశపెట్టనున్న కొన్ని ముఖ్య పథకాలను ఆయన వివరించారు. యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ మొత్తాన్ని ప్రస్తుతం ఉన్న రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచనున్నారు. సభ్యులందరికీ ఒకే విధానంలో రూ. 20 లక్షల వరకు రుణం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీపావళి పండుగకు ఒకటి రెండు రోజుల ముందు సభ్యుల బ్యాంకు ఖాతాల్లో డివిడెండ్ మొత్తాన్ని జమ చేయనున్నారు. మరణించిన సభ్యుల కుటుంబాలకు ఇచ్చే ఫెనరల్ సహాయాన్ని రూ. 10 వేల నుంచి రూ. 15 వేలకు పెంచనున్నారు. రికవరీ కాని కేసులకు లీగల్ నోటీసులు పంపి చట్టపరంగా వసూలు చేయనున్నారు. అలాగే, అన్ని రుణాలకు ఒకే అప్లికేషన్ ఫారం విధానాన్ని తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఆర్సీసీఎస్ డైరెక్టర్ డా.డి. శ్రీనివాస్ యాదవ్, నామినేటెడ్ డైరెక్టర్ దేవులపల్లి రాఘవేందర్, 10వ కానిస్టెన్సీ డైరెక్టర్ ఓ.వై. స్వామి, మాజీ డైరెక్టర్ పాక వేదప్రకాష్, డెలిగేట్లు బి. శ్రీనివాస్, ఇ. రాజేందర్, జి. రాజు, సునీల్, జి. నాగరాజు, నల్ల రమేష్, ఎల్.కె. యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో పోస్టల్ ఉద్యోగుల పాత్ర కీలకం

## 78 రోజుల దసరా బోనస్ ప్రకటించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేశాభివృద్ధిలో పోస్టల్ ఉద్యోగుల పాత్ర కీలకమని, వారికి కూడా 78 రోజుల దసరా బోనస్‌ను ప్రకటించాలని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్ 'సి' రాష్ట్ర అధ్యక్షుడు ఉకంటి మహేందర్ డిమాండ్ చేశారు. దసరా పండుగ సమీపిస్తున్న తరుణంలో, దేశవ్యాప్తంగా పనిచేస్తున్న 4.5 లక్షల మందికి పైగా పోస్టల్ ఉద్యోగులు ఉత్పాదకత ఆధారిత బోనస్ (పీఎల్ బీ) కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో, క్షేత్ర స్థాయిలో వాటిని విజయవంతంగా అమలు చేయడంలో పోస్టల్ ఉద్యోగులు ముందున్నారని మహేందర్ పేర్కొన్నారు. బ్యాంకింగ్ రంగంలో సైతం గ్రామీణ ప్రాంత ప్రజలకు నిరంతర ఆర్థిక సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల రైల్వే ఉద్యోగులకు ప్రకటించిన విధంగానే పోస్టల్ ఉద్యోగులకు కూడా 78 రోజుల బోనస్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాక, కేంద్ర ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇప్పటివరకు కరువు భత్యం (డీఏ), కరువు ఉపశమనం (డీఆర్) ప్రకటించకపోవడం శోచనీయమని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే డీఏ, డీఆర్ ప్రకటించి, జూలై నెల నుంచి ఉద్యోగులకు, పెన్షనర్లకు బకాయిలను చెల్లించాలని ఉకంటి మహేందర్ కోరారు.

# స్వచ్ఛతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పరిశుభ్రతతోనే అందరికీ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య అన్నారు. 'స్వచ్ఛ మహోత్సవ్ 2025' కార్యక్రమంలో భాగంగా ఖిలా వరంగల్‌లోని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ), ఏవీవీ ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక ప్రదేశంలో స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొనడం మనందరి అదృష్టమని తెలిపారు. ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల సీజనల్ వ్యాధులు, ముఖ్యంగా దోమల వల్ల వచ్చే రోగాలను నివారించవచ్చని చెప్పారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇతరులను కూడా చైతన్యపరచాలని ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ముఖ్య అధికారి హెచ్.ఆర్. దేశాయ్, ఏఎస్ఐ అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ కృష్ణ చైతన్య, కన్జర్వేషన్ అసిస్టెంట్ గోల్కొండ మల్లేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, గైడ్ రాజు, సీనియర్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు దేవిశ్రీ ప్రసాద్, సాకేత్, సాత్విక్, చిరంజీవి, శివ, ఫయాజ్, సాయి హర్షిత్, క్రాంతి, మన్మిత, నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణవ్‌తోనే హుజూరాబాద్ అభివృద్ధి సాధ్యం

**వరంగల్ వాయిస్, హుజూరాబాద్ :** నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ నాయకుడు ప్రణవ్ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఇందులో భాగంగానే హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరో రూ. 15 కోట్ల చొప్పున మొత్తం రూ. 30 కోట్లు నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధుల కేటాయింపు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, గురువారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో నగరాలకు ధీటుగా మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తున్నామని, ఇది కాంగ్రెస్ పార్టీ విధానమని స్పష్టం చేశారు. ఉప ఎన్నికల తర్వాత నిధులు లేక నిలిచిపోయిన హుజూరాబాద్ అభివృద్ధికి ప్రణవ్ నాయకత్వంలో నిధులు మంజూరు కావడం సంతోషకరమని పేర్కొన్నారు. అలాగే, గతంలో ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా ఉన్న కౌశిక్ రెడ్డి హయాంలో నిధులు తీసుకురాలేదని, ఇప్పుడు నిధులు



తెచ్చినట్టు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ఒకవేళ నిధులు తీసుకురావాలనే చిత్తశుద్ధి ఉంటే, ఎన్నికల సమయంలో ఫామ్ హౌస్‌లో ఉన్న కేసీఆర్ ద్వారా నియోజకవర్గానికి తీసుకొస్తానన్న వెయ్యి కోట్లను తీసుకురావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, బ్లాక్ కాంగ్రెస్, యూత్, యువజన కాంగ్రెస్, మైనారిటీ నాయకులు, బీసీ, ఎస్సీ సెల్, సేవాదళ్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వామి దేవాలయానికి విరాళం

**వరంగల్ వాయిస్, గణపురం :** ప్రసిద్ధ కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో రాబోయే కార్తీక మాసంలో జరగనున్న గణపతి, శివలింగ, నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హనుమకొండకు చెందిన మంద సువర్ణ, రమేష్ గౌడ్ (పోలీస్ డిపార్ట్‌మెంట్) దంపతులు రూ. 5,116 విరాళం అందించారు. ఈ విరాళాన్ని ఆలయ కమిటీ ఛైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, దాతలకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, భటిక స్వామి, బూర రాజగోపాల్ గౌడ్, మాదాసు మొగిలి గౌడ్, మాదాసు అర్జున్ గౌడ్, ఉయ్యాల భిక్షపతి గౌడ్, మోతపోతుల రాజన్న గౌడ్, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు సెప్టెంబర్ 26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలోని బీసీ సెల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ వేడుకలకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం ఒక సర్కులర్ విడుదల చేస్తూ, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం గురించి బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ కూడా ఒక ప్రకటన విడుదల చేశారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ఆమె త్యాగాలను స్మరించుకోవడానికి ఈ వేడుకలు దోహదపడతాయని ఆయన తెలిపారు.

# దుర్గామాత సన్నిధిలో బతుకమ్మ ఆట



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ప్రాంతంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం దుర్గ మాత సన్నిధిలో మహిళలు బతుకమ్మ ఆడి, పాటలు పాడారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం పురోహితుడు వినయ్ శాస్త్రోక్తంగా దుర్గామాతకు పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, అమ్మవారు అందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, మంజుల, రక్షిత, నర్మద, సంధ్య, స్వప్న, భవాని తదితర మహిళలతో పాటు భక్తులు నాగేశ్వరరావు, సుదర్శన్, ప్రసాద్, యుగేందర్ పాల్గొన్నారు.

# తహసీల్దార్ ను సత్కరించిన బాసని చంద్ర ప్రకాష్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల నూతన తహసిల్దారుగా రోకుల ప్రవీణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా, రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు సభ్యులు బాసని చంద్ర ప్రకాష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రవీణ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ నూతన తహసిల్దారు మండల అభివృద్ధిలో భాగస్వామి అవుతారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ, ఇక్కడ కూడా అదే స్ఫూర్తితో పనిచేసి మంచి పేరు తెచ్చుకుంటారని అన్నారు.

## అంత్యోదయ సిద్ధాంతాన్ని అమలు చేస్తున్న మోడీ



**వరంగల్ వాయిస్, పరకాల:** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పరకాల పట్టణంలో బీజేపీ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షత వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాజుల నిరంజన్ జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ "పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 'అంత్యోదయ' సిద్ధాంతాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజయవంతంగా అమలు చేస్తున్నారు" అని అన్నారు. 'ఇంటిగ్రల్ హ్యూమనిజం' (ఏకాత్మ మానవతావాదం) ఈ దేశానికి అత్యవసరమని, ఆయన ఆలోచనలు తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గనిర్దేశం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు దగ్గు విజేందర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, కుక్కల విజయ్ కుమార్, మిడిదొడ్డి నరేష్, బాసాని సోమరాజు, ఆకుల రాంబాబు, ముత్యాల దేవేందర్, ఆకుల శ్రీధర్, కానుగుల గోపీనాథ్, గాజుల రంజిత్, ఆకుల రాజేందర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ జయంతి



**వరంగల్ వాయిస్, శాయంపేట:** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని శాయంపేట మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. అనంతరం నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీవితం, ఆయన ఆచరించిన 'అంత్యోదయ' సిద్ధాంతం గురించి వివరించారు. ఉపాధ్యాయ ఆలోచనలు ఏకత్వం, మానవతా భావనలకు ప్రతీక అని, ఆయన సిద్ధాంతాలు ప్రస్తుత సమాజానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన మార్గాన్ని గుర్తుచేసుకున్నారు. పండిట్ దీన్‌దయాళ్ ఆలోచనలు సమాజంలో అసమానతలను తొలగించి, అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి దోహదం చేస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, యువ మోర్చా జిల్లా నాయకుడు కొత్తపల్లి శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, బూత్ అధ్యక్షులు బాసాని నవీన్, గొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని హరిత కాకతీయలో పర్యాటక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం.శివాజి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో భాగంగా, పర్యాటక రంగం ప్రాధాన్యతను చాటిచెప్పేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ థీమ్ ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు ముందు, విద్యాశాఖ సహకారంతో హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పర్యాటక రంగంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు హరిత కాకతీయలో జరిగే కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందజేస్తామని ఎం.శివాజి వివరించారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# 'ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల పేరుతో ఒక మొక్క నాటాలి'


■ బీజేపీ రాష్ట్ర నేత పెసరు విజయచందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, దామెర:** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా పక్షం'లో భాగంగా హనుమకొండ జిల్లా దామెర మండలంలో 'అమ్మ పేరుతో ఒక మొక్క' అనే కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. అనంతరం విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణం పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల పేరుతో ఒక మొక్క నాటితే అది గొప్ప సేవ అవుతుందని పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ రక్షణ ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అంతకుముందు, బస్టాండ్ సెంటర్‌లో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్‌కుమార్, మాజీ సర్పంచులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మంద రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు వీసం రమణ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గండు సారయ్య, జిల్లా అధికార ప్రతినిధులు గంకిడి బుచ్చిరెడ్డి, పెద్ది కిషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగవేన రవీందర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రాజమొగిలి, కొమిడి మహేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు వేల్పుల సుధాకర్ వాజ్‌పాయ్, ఎక్కాలదేవి రమేష్, బత్తుల సుమంత్ పాల్గొన్నారు.

## కూష్మాండి అలంకారంలో పద్మాక్షి దేవి దర్శనం

### ఘనంగా చండీహోమం, అన్నదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవి అమ్మవారు గురువారం నాలుగో రోజు కూష్మాండి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 4:30 గంటలకు షోడశ కలశాలతో, పంచకారకాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అలంకారంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తన్మయత్వం చెందారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం అమ్మవారి మహిమకు ప్రత్యక్ష నిదర్శనమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా చండీహోమంలో సుంకరి నరేందర్, బత్తుల శ్రీనివాస్ దంపతులు ఉభయదాతలుగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో 150 మంది అన్నప్రసాదం స్వీకరించారు. ఉభయదాతలకు వేద పండితులు నాగిళ్ల షణ్ముఖ పద్మనాభ అవధాని ఆశీర్వచనం అందించారు. పంచాహ్నిక సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు సాయంత్రం 5:30 గంటలకు త్రినగరి మహిళలతో సామూహిక సౌందర్యలహరి పారాయణం జరిగింది. రాత్రి 7 గంటలకు తాడూరి రేణుక, బొంపెల్లి సుధీర్ రావు, వెంపటి శ్రావణి, పురావస్తు హర్షిత శిష్య బృందాలచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులకు, గురువులకు పద్మాక్షి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సన్మానం చేసి ప్రసాదాలు అందజేశారు.

## చిట్యాల ప్రెస్ క్లబ్ సభ్యుడికి ఆత్మీయ పరామర్శ

### మోకిడి సతీష్‌కు ఆర్థిక సహాయం



**వరంగల్ వాయిస్, చిట్యాల :** అనారోగ్యం బారిన పడిన చిట్యాల ప్రెస్ క్లబ్ సభ్యుడు మోకిడి సతీష్‌ను గురువారం ప్రెస్ క్లబ్ మిత్రులు ఆత్మీయంగా పరామర్శించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల ఐలన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చిట్యాల మండలం నైనపాక గ్రామానికి చెందిన మోకిడి సతీష్ నెల రోజుల క్రితం దోమ కాటుకు గురై తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవలే ఇంటికి తిరిగి వచ్చారు. ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులందరూ కలిసి ఆయనను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఐలన్న మాట్లాడుతూ సతీష్ విలేకరిగా ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ఎన్నో వార్త కథనాలను ప్రచురిస్తున్నారని కొనియాడారు. ఆయన అనారోగ్యానికి గురైనందున ఆర్థికంగా ఆదుకోవాలని, దీనిపై టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, శ్యామంతుల శ్యాముతో కలిసి రాష్ట్ర నాయకులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రాము, ఉపాధ్యక్షుడు పుల్ల రవితేజ, కార్యదర్శి కట్కూరి రమేష్, కోశాధికారి శృంగారపు రంగాచారి, ముఖ్య సలహాదారులు చింతల రమేష్, సంఘ సభ్యులు వెల్దండి సత్యనారాయణ, బోల్ల రాజేందర్, చింతల రాజశేఖర్, కట్కూరి శ్రీనివాస్, బుర్ర రమేష్, గుర్రపు రాజమౌళి, సరిగొమ్ముల రాజేందర్, మడి పలుకుల సంపత్ పాల్గొన్నారు.

# 'పండిట్ దీన్‌దయాళ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం'

◆ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ గౌడ్



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జనసంఘ్ వ్యవస్థాపకులలో ఒకరని, ఏకాత్మత, మానవతావాదం సిద్ధాంతాలను ప్రపంచానికి అందించిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ఆయన ప్రతిపాదించిన 'అంత్యోదయ' సిద్ధాంతం నవభారత రూపశిల్పిగా ఆయనను నిలిపిందని తెలిపారు. "అంత్యోదయ అంటే సమాజంలో అత్యంత పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం. ఈ విధానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోంది" అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సాధారణ జీవితం గడుపుతూ గొప్ప ఆలోచనలు చేసిన మానవతామూర్తి దీన్‌దయాళ్ అని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పీసాల సాంబయ్య, బూత్ అధ్యక్షులు బూర దశరథం, కుక్కల కుమారస్వామి, బయ్య శ్రీనివాస్, భయ్యా భిక్షపతి, గుండెబోయిన రఘుపతి, టెంకురాల రామారావు, పెరుమాండ్ల కోర్నేలు, బరుపట్ల శ్రీశైలం, కోగిల కొమరయ్య, కుక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు వారంలో ఒక గంట కేటాయించాలి

## ◆ ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ పిలుపు

**వరంగల్ వాయిస్, జనగామ:** పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ వారంలో ఒక గంట శ్రమదానం చేసి 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమానికి తోడ్పడాలని ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కార్యక్రమంలో భాగంగా జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో నిర్వహించిన 'ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలిసి కలెక్టర్ ఒక గంట పాటు శ్రమదానం చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ ఏర్పాటు చేసిన 'స్వచ్ఛ పండాల్', 'స్వచ్ఛ మండపం'లో కలెక్టర్ చేత ప్రత్యేక పూజలు చేయించారు. ఆ తర్వాత గ్రామ ప్రజలందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వారంలో ఒక గంట మీ ఇంటి కోసం, మీ వాడ కోసం శ్రమదానం చేస్తే, అది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది" అని అన్నారు. పరిశుభ్రత పాటించాల్సిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి,




స్వచ్ఛతా హి సేవ టీ-షర్టులు, క్యాప్‌లు అందజేశారు. అంతకుముందు, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ కరుణాకర్, జిల్లా అదనపు పీడీ చంద్రశేఖర్, ఎంపీడీవో సంపత్, పంచాయతీ కార్యదర్శి స్వప్నలు కలెక్టర్‌కు 'స్వచ్ఛ బతుకమ్మ'తో స్వాగతం పలికారు. స్వచ్ఛత నినాదాలతో ర్యాలీ నిర్వహించి, శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శంకరయ్య, గ్రామ ప్రజలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్ ఇక్బాల్ ను కలిసిన మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** మండల రెవెన్యూ కార్యాలయానికి నూతన తహశీల్దార్‌గా బదిలీపై వచ్చిన ఇక్బాల్ ని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్పొరేటర్ మరుపల్ల రవి, తహశీల్దార్‌కు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని విధాలా అనుభవం కలిగిన మీరు ఖిలా వరంగల్ మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు శెట్టి మోహన్, కుండె రాజు, తవటం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ లో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషి అభినందనీయం




**వరంగల్ వాయిస్, దామెర :** ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాల, హనుమకొండలోని ఎన్.ఎస్.ఎస్. యూనిట్-1, 2 ఆధ్వర్యంలో జరుగుతున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వలంటీర్లు దామెర మండలంలోని సింగరాజుపల్లిలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం శారీరక వ్యాయామం అనంతరం, వలంటీర్లు సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం, హనుమాన్ దేవాలయం, అంగన్‌వాడీ కేంద్రం, దామెర గ్రామ శివాలయ పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించి, గుంతలను పూడ్చారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా శ్రమదానం చేసిన ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలను సింగరాజుపల్లి గ్రామ కార్యదర్శి రజిత, గ్రామ పెద్దలు కచ్చకాయల రవీందర్ దంపతులు అభినందించారు. మధ్యాహ్నం జరిగిన వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతుల్లో కళాశాల ఆంగ్ల అధ్యాపకుడు మట్టెడ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాఫ్ట్ స్కిల్స్ (నైపుణ్యాలు) అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కమ్యూనికేషన్, టీమ్ వర్క్, సమస్యల పరిష్కారం, విమర్శనాత్మక ఆలోచన వంటి నైపుణ్యాలు ఇలాంటి శిబిరాల ద్వారా వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకురాలు జి.కమలాదేవి, అధ్యాపకులు కే.రేణుక, ప్రణధర్ చౌహాన్, పోషిని మహేందర్ పాల్గొన్నారు. సాయంత్రం వలంటీర్లు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. శుక్రవారం ఉదయం 11:30 గంటలకు దామెర జడ్పీ పాఠశాలలో శిబిరం ముగింపు సమావేశం ఉంటుందని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు ఆర్.ప్రవీణ్ కుమార్, డాక్టర్ సవాసి శ్రీనివాస్ తెలిపారు.

# ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి (ఎంజీఎన్ఆర్ఈజీఏ) రూ. 2.70 లక్షల కోట్లు కేటాయించి, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, రోజుకు రూ. 800 కూలీ ఇవ్వాలని సీపీఐ 25వ జాతీయ మహాసభ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎంయూ) జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. చండీగఢ్‌లో జరిగిన ఈ మహాసభలో బీకేఎంయూ జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జారీ సింగ్ గోరియా ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ఆయన పేర్కొన్నారు.వామపక్ష పార్టీల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం ప్రారంభించిన ఈ చారిత్రక పథకాన్ని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతోందని వెంకట్రాములు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నివారించి, పేదలకు ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేయడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో కార్మికులకు కనీస అవసరాలైన మంచినీరు, నీడ, మెడికల్ కిట్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్-గ్రేషియా చెల్లించాలి. ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలి. పట్టణ ప్రాంతాల్లోని కార్మికులకు పని కల్పించడానికి పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావాలని పలు తీర్మానాలు చేశారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణ, సక్రమ అమలు కోసం గ్రామీణ, పట్టణ పేదలు సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఐ జాతీయ మహాసభ పిలుపునిచ్చినట్లు వెంకట్రాములు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**వరంగల్ వాయిస్, పరకాల:** ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు, దామెర, నడికూడ, పరకాల టౌన్, పరకాల మండలాలకు చెందిన 70 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ. 20 లక్షల 50 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్ పథకం నిలుస్తుందని, తమ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తోందని చెప్పారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా సరిగ్గా పంపిణీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న వాటిని కూడా మంజూరు చేశామని ప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. అలాగే, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు.

# ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌ను హనుమకొండ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఉమ్మడి వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ భారత సమాచార హక్కు చట్టం, 2005 ప్రకారం ప్రధాన సమాచార కమిషనర్, ఇతర కమిషనర్ల నియామకానికి సిఫార్సులు చేసే కమిటీ గురించి వివరించారు. ఈ కమిటీలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, పార్లమెంటులో ప్రతిపక్ష నేతలు సభ్యులుగా ఉంటారని తెలిపారు. సెక్షన్ 12 ప్రకారం ప్రధాని ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తారని, ఇది ప్రభుత్వ సమాచార కమిషనర్లను నియమించి పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. అక్టోబర్ 12న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరగనున్న ఆవిర్భావ దినోత్సవ మహాసభను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపినాథ్ కట్టెకోల, మీసాల విజయ్




(హనుమకొండ జిల్లా అధ్యక్షుడు), జనగాని నాగరాజ్ (జిల్లా ఇంచార్జ్), కొంగటి రాజ్‌కుమార్ (జిల్లా ఉపాధ్యక్షుడు), పల్లంకొండ విజయ సూర్య (జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్), పెరుమాండ్ల రవి (కన్వీనర్), పసునూటి కుమార్ స్వామి (కోఆర్డినేటర్), పోడేటి శివ (ప్రధాన కార్యదర్శి), బైరగోని ధనుష్ (కో కన్వీనర్), కాశబోయిన అరవింద్ (అధికార ప్రతినిధి), మస్కా అన్వేష్ (వర్కింగ్ ప్రెసిడెంట్), గోల్కొండ రజనీకాంత్ (ఉపాధ్యక్షుడు), జన్ను సదానందం (కార్యదర్శి), కుమ్మరి కుమార్ స్వామి (కార్యదర్శి), తుపాకుల దశరథం (కార్యదర్శి), కోవరాజు సాగర్ (కమలాపూర్ మండల అధ్యక్షుడు), ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 30 కోట్ల నిధుల విడుదల

## హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేత అంబాల రాజు



**వరంగల్ వాయిస్, జమ్మికుంట:** హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 30 కోట్ల నిధులు విడుదల చేయడంపై జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఒక ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి ఒడితల ప్రణవ్ బాబు నిరంతర కృషి వల్లే ఈ నిధులు విడుదల అయ్యాయని అంబాల రాజు అన్నారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, ప్రణవ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వానికి వారధిగా పనిచేశారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబులకు నిరంతరం ప్రతిపాదనలు పంపి, నిధుల విడుదల కోసం కృషి చేశారని తెలిపారు. నిధుల విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఒడితల ప్రణవ్ బాబులకు ఈ సందర్భంగా అంబాల రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంప్రదాయాలను కాపాడుదాం

## కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కేయూ :** తెలంగాణ ఆడపడుచుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కేయూ మహిళా ఉద్యోగినుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. పరిపాలన భవన ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకల్లో వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రంతో కలిసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ ప్రకృతిని పూజించే, సంప్రదాయాలను నిలుపుకునే పండుగ అని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం మాట్లాడుతూ బతుకమ్మ పండుగ చోళుల కాలం నుంచే ఉందని, ఇది చారిత్రక ప్రాధాన్యత కలిగిన పండుగ అని తెలిపారు. ప్రతి పువ్వుకు ఒక ప్రత్యేకత ఉంటుందని, దీని ద్వారా ప్రకృతి పట్ల మానవుల అనుబంధం తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు డా.బి.రమ, డా.బి.సుకుమారి, కె.అనితా రెడ్డి, డా.చిర్రా రాజు, అలాగే పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ధ్రువ విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబరాలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ధ్రువ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో, విద్యార్థినులు కళాత్మకంగా బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఆడిపాడారు. కళాశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ధ్రువ విద్యాసంస్థల యాజమాన్యం, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్, ధ్రువ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ధ్రువ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సతీష్, వైస్ ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల విలువలను నేటి తరానికి తెలియజేయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని డైరెక్టర్లు తెలిపారు.

# ఎఫ్ సీఐలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** చిన్న, పెద్ద తేడా లేకుండా.. "ఒక్కేసి పువ్వేసి చందమామా.. ఒక్క జాములాయే చందమామ" అంటూ ఎఫ్‌సీఐ మహిళా ఉద్యోగులు గురువారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. కాజీపేటలోని ఎఫ్‌సీఐ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులందరూ ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ ప్రఖార్ వర్మ, ఏజీఎం ఇందు, మేనేజర్‌లు దివ్య, జ్యోత్స్న, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్ కుమార్, ధీరజ్ కుమార్, ప్రసన్నకుమార్, భాస్కర్ రావు, వెంకటనారాయణ, మధన్ కుమార్, రాంమూర్తి, రవీందర్, మోహన్ కృష్ణ, శైలజతో పాటు ఇతర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఎఫ్‌సీఐ సిబ్బంది సి. జగదీష్, ఐత రాజు, హరి కిషన్, కార్తీక్, కృష్ణ, అజయ్, ఉమర్, జకీర్, సురేష్, కిరణ్, మురళి, లక్ష్మణ్, సత్యందర్, ఇంద్రలాల్, శ్రావణ్, సిద్ధు, ఆది, కళ్యాణ్, యశ్వంత్, అజయ్ తదితరులు ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

## ◆ డీసీసీబీ చైర్మన్ రవీందర్‌రావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పూలను దేవతలుగా భావించి జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణకు ఒక ప్రత్యేక సంస్కృతి అని తెలంగాణ కో–ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు (టీజీ క్యాబ్) & డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. గురువారం వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) ప్రధాన కార్యాలయంలో మహిళా ఉద్యోగులు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని, రంగురంగుల పువ్వులను కీర్తిస్తూ బతుకమ్మను జరుపుకుంటారని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని, ఇది ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందని అన్నారు. దసరా నవరాత్రుల వేళ తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో గౌరీదేవిని పూజించే పూల సంబురమని రవీందర్‌రావు పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులందరూ ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుతూ ముందుగానే విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఎండీ వజీర్ సుల్తాన్, జీఎంలు ఉషాశ్రీ, పద్మావతి, డీజీఎం అశోక్, ఏజీఎంలు గొట్టం స్రవంతి, గంప స్రవంతి, మధు, కృష్ణమోహన్, రాజు, ఇతర బ్యాంకు ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని దామెర చెరువు వద్ద జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ వేడుకల కోసం చేపట్టిన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో, మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడారు. ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను సమయానికి అందుబాటులో ఉంచాలని సూచించారు. వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఉత్సవాలు విజయవంతం కావడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతికి భారీ ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 27న పద్మశాలి పరపతి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను జేఏసీ కన్వీనర్ వైద్యం రాజగోపాల్ ఆవిష్కరించారు. ఉదయం 9 గంటలకు బాలసముద్రం ఏకశిలా పార్క్ నుంచి ప్రారంభమయ్యే బైక్ ర్యాలీ, అదాలత్ జంక్షన్ మీదుగా ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్‌కు చేరుకుంటుంది. అక్కడ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన తర్వాత, కలెక్టరేట్‌లో జరిగే అధికారిక కార్యక్రమంలో పద్మశాలీలు పాల్గొంటారని వైద్యం రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సోదరసోదరీమణులు, కులబంధువులు, నేత కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం కోసం గత రెండు నెలలుగా దాదాపు 30 పరపతి సంఘాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం, సమన్వయ సమావేశాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ర్యాలీలో సుమారు వెయ్యి మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. అలాగే, ఓబీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాంనగర్‌లో జరిగిన సమావేశంలో, గౌడ, ముదిరాజ్, యాదవ, రజక, కుమ్మరి తదితర బీసీ సంఘాలు కూడా ఈ ర్యాలీలో పాల్గొనాలని నిర్ణయించాయి. ఈ కార్యక్రమ ఏర్పాట్లలో గుర్రం కోటేశ్వర్, తుమ్మ సదానందం, దేవులపల్లి సదానందం, గుండేటి చక్రపాణి, బత్తుల రమేష్, బింగి శ్రీనివాస్, కేదాసి వెంకన్న, వడ్డేపల్లి శ్రీనివాస్ తదితరులు కీలకపాత్ర పోషించారు. జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, వేముల నాగరాజు, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ అందించిన సహకారానికి వైద్యం రాజగోపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

## హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో నిర్మించిన 'ఇందిరమ్మ ఇల్లు' లబ్ధిదారు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పండుగ వాతావరణంలో, కుటుంబ సభ్యులు మరియు బంధువుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం గురువారం జరిగింది. భీమదేవరపల్లికి చెందిన లబ్ధిదారు మార్పాటి సుధా నిర్మించుకున్న నూతన గృహప్రవేశాన్ని పురస్కరించుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. తమ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైనందుకు సుధా–అశోక్ రెడ్డి దంపతులు మంత్రిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్న సుధా దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి పథకాలతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని ఆయన అన్నారు. గృహ నిర్మాణ శాఖ డీఈ రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజు, స్థానికులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, చిట్యాల:** తెలంగాణ ప్రజా ప్రభుత్వం మైనారిటీల కోసం కొత్తగా రెండు పథకాలను ప్రవేశపెట్టడం పట్ల కృతజ్ఞతగా భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశాయి. ఈ సందర్భంగా రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ నెల 19న మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రెండు కీలక పథకాలు ప్రకటించారని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద వెనుకబడిన ఫకీర్, నూర్ భాషా, దూదేకుల వర్గాలకు చెందిన వితంతు, ఒంటరి మహిళలకు రూ. 50 వేల ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ పథకం కింద 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల మైనారిటీ యువతీయువకులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందజేస్తారు. ఈ పథకాలకు అక్టోబర్ 6వ తేదీ వరకు మీ–సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని రాజ్ మహమ్మద్ తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, మైనారిటీ నాయకులు రంజాన్ అలీ, రషీద్, ఆటో అంకుష్, సాదిక్, తాయూబ్, అబ్దుల్ రెహమాన్, మహబూబ్, అలీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# అంత ధర ఉంటుందా..?

తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ''మా ఇంటి బంగారం'' సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ ''రక్త బ్రహ్మాండ్'' లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత-రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# షారూక్ ఖాన్‌పై పరువు నష్టం కేసు

మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.



# ఓజీ షోలో విషాదం



స్పీకర్స్ పడిపోవడంతో వ్యక్తికి గాయాలు

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఏ సర్టిఫికెట్ సినిమాకు

- **పిల్లాడితో ఎమ్మెల్యే మాధవి**
- **పలువురు నెటిజన్ల విమర్శలు**

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు మాత్రమే ఓజీ సినిమా చూడడానికి వీలు ఉంది. అయితే సెన్సార్ ఇచ్చిన నిబంధనలను పక్కనపెట్టి.. ఈ సినిమాకు పిల్లలను అనుమతించినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ సినిమాకు జనసేన ఎమ్మెల్యే మాధవి లోకం వెళ్లగా.. అక్కడ సినిమా చూసిన అనంతరం ఓజీ చూశాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్‌లో ఒక చిన్నపిల్లవాడు కనిపిస్తున్నాడు. దీంతో సెన్సార్ ఏ సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాకు పిల్లలను ఎలా అనుమతించారంటూ అటు థియేటర్ యాజమాన్యంతో పాటు ఇటు జనసేన ఎమ్మెల్యే మాధవిని నెటిజన్లు విమర్శిస్తున్నారు. కొందరూ అయితే పిల్లలను ఏ రేటింగ్ సినిమాకు తీసుకురాకుడదని తెలియదు. నువ్వు ఒక ఎమ్మెల్యే అంటూ కామెంట్లు పెడుతున్నారు.



# జయం రవికి మరో షాక్

## ఇంటిని వేలం వేయనున్న బ్యాంకు


తమిళ నటుడు జయం రవి (రవి మోహన్) మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇప్పటికే తన భార్య ఆర్తితో విడాకుల వివాదం కోర్టులో నడుస్తుండగా.. తాజాగా అతడి ఇల్లు వివాదంలో చిక్కుకుంది. చెన్నైలోని ఇంజంబక్కంలో ఉన్న ఆయన ఇంటిని వేలం వేయడానికి బ్యాంకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఇంటికి సంబంధించి జయం రవి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో ప్రైవేటు బ్యాంక్ అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులను అంటించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త కోలీవుడ్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. జయం రవి తన ఇంటి కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో గృహ రుణం తీసుకున్నట్లు సమాచారం. ఈ రుణానికి సంబంధించిన నెలవారీ ఈఎంఐలను ఆయన చెల్లించకపోవడంతో వడ్డీతో కలిపి సుమారు రూ.7.60 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ రుణం చెల్లించమని బ్యాంక్ యాజమాన్యం గతంలో పలుమార్లు జయం రవికి నోటీసులు పంపించింది. కానీ వాటికి జయం రవి స్పందించకపోవడంతో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ కింద ఈ ఇంటిని వేలం వేసి తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి బ్యాంక్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది.

# మహాలక్ష్మిగా అమ్మవారు

- నాలుగో రోజుకు చేరిన శరన్నవరాత్రోత్సవాలు
- శంకరమఠంలో మహా మృత్యుంజయ హోమం



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** దేవీశరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం నాలుగో రోజు భద్రకాళీ అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. మహాలక్ష్మిరూపంలో ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులకు అఖండలక్ష్మి ప్రాప్తి కలిగిస్తుందని అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. నవదుర్గా కల్పోక్త నవరాత్ర పూజా విధానాన్ని అనుసరించి అమ్మవారిని కూష్మాండీ, గిరిజా క్రమాలలో పూజారాధనలు జరిపారు. గిరిజా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు సాధకులకు సకల సౌభాగ్యాలు ప్రాప్తింప జేస్తుందని పేర్కొన్నారు. సావిత్రిగా అలంకరించి అమ్మవారిని ఈరోజు ఉదయం సూర్యప్రభ వాహనం మీద, బ్రాహ్మీమాతగా అలంకరించి సాయంకాలం హంస వాహనంపై ఊరేగించారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు దేవాలయానికి పోటెత్తారు. సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి.



**శంకర మఠంలో..**

వరంగల్ శ్రీ శృంగేరి శంకరమఠంలో జరుగుతున్న శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం పుల్లూరి దేవేందర్–పద్మ దంపతులు మహా మృత్యుంజయ హోమం నిర్వహించారు. శంకరమఠం ప్రధానార్చకులు సంగమేశ్వర జోషి ఆధ్వర్యంలో అర్చకులు చంద్రశేఖర శర్మ, బలరాం మిశ్రాల ఆధ్వర్యంలో గోపూజ, సంకల్పం, గణపతి పూజ, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పుణ్యవచనం అనంతరం విశేష అలంకరణతో శ్రీ శారద అమ్మవారికి విశేష పూజలు చేశారు. మహా మంగళ హారతులు అనంతరం శ్రీ శారదా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. నగరంలో భారీ వర్షం పడుతున్నప్పటికీ వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు శ్రీ శృంగేరి శంకరమఠం చేరుకొని శ్రీ శారదా అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం వేణుగోపాల్ అనుపమ దంపతుల ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన నిర్వహించారు. రాత్రి బ్రహ్మశ్రీ వెలిదే నరసింహమూర్తి భాగవతార్ భుకైలాసం హరికథ భక్తులను తన్మయత్వంలో మైమరిపించింది. ఈ కార్యక్రమాలలో శ్రీ శంకర సేవా సమితి సభ్యులు భక్తులకు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ జయంతి కమిటీలో చిప్ప వెంకన్న



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** ఈ నెల 27 న హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 56 మందితో నిర్వహణ కమిటీని బీసీ సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖ నియమించింది. కమిటీ వైస్ చైర్మన్ గా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి చిప్ప వెంకటేశ్వర్లు నేతను నియమించారు. ఏర్పాట్లను పర్యవేక్షించడంతోపాటు కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యతలను వీరికి అప్పగించారు. దీంతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ట్రాన్స్ పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ కు చిప్ప వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.




# 30న బతుకమ్మ.. అక్టోబర్ 2న దసరా..

- ప్రకటించిన దసరా ఉత్సవ కమిటీ

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** బతుకమ్మ పండుగ విషయంలో నెలకొన్న సందిగ్ధతకు దసరా ఉత్సవ కమిటీ క్లారిటీ ఇచ్చింది. గురువారం దసరా ఉత్సవ కమిటీ కార్యవర్గం కరీమాబాద్ లోని ఆదర్శ ట్రస్ట్ భవన్ లో సమావేశమై బతుకమ్మ, దసరా ఉత్సవం తేదీలను ప్రకటించింది. సద్దుల బతుకమ్మను ఈ నెల 30న, రావణ వధ, విజయదశమిని అక్టోబర్ 2 గురువారం నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండా వెంకన్న గౌడ్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా

- ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకున్న తహసీల్దార్
- నోటీసులు జారీ చేయనున్న అధికారులు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరం నడి బొడ్డున ఉర్సు గుట్ట ప్రాంతంలో సర్వే నెంబర్ 355 లోని సుమారు ఎకరం ప్రభుత్వ భూమి కబ్జాకు గురికావడం సంచలనంగా మారింది. ఉర్సు గుట్టను ఆనుకుని ఉన్న పట్టా భూమిని కొనుగోలు చేసిన బడా వ్యాపారి పట్టా భూమితో పాటు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కూడా కలుపుకొని ప్రహరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే బడా వ్యాపారికి కొమ్ము కాస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ హుటాహుటిన అక్కడికి చేరుకుని ప్రహరీ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని సదరు వ్యాపారికి ఆదేశాలు జారీ చేశారు. సర్వే నంబర్ ఒకటైతే నిర్మాణం ప్రభుత్వ భూమిలో చేపడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో బడా వ్యాపారికి నోటీసులు జారీ చేయనున్నట్లు ప్రకటించారు.

# మంత్రి కొండా సురేఖతో రంగనాథ్ భేటీ

- బతుకమ్మ కుంట పునరుద్ధరణపై కితాబు
- ఎండోమెంటు భూముల పరిరక్షణకు హైడ్రా సాయం కావాలన్న మంత్రి

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సచివాయలంలోని ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో గురువారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంపై రంగనాథ్‌ను మంత్రి సురేఖ అభినందించారు. శభాష్ అంటూ కితాబిచ్చారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందుకోసం ప్రభుత్వ పరంగా... శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. అయితే, ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేయగా... సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్ మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్ మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసినప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని.. కానీ, సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారు. కాగా, బతుకమ్మ కుంట వేడకులకు మంత్రి సురేఖను రంగనాథ్ ఆహ్వానించారు.

# కొత్త మద్యం షాపులకు నోటిఫికేషన్

- శుక్రవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణలో కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలైంది. శుక్రవారం నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయించనున్నారు. కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. అలాగే టెండర్ ఫీజును రూ.3 లక్షలుగా నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు నవంబర్ 30తో ముగియనుంది. ఇక ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు మద్యం దుకాణాలు పొందడానికి అనర్హులుగా పరిగణించబడతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాల్లో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లుగా నిర్ణయించినట్లు ఎక్సైజ్ శాఖ పేర్కొంది.



# బతుకమ్మ ఆడిన కార్పొరేటర్

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** బతుకమ్మ పండుగ సందర్భంగా 5వ రోజు గురువారం ఉర్సు కరీమాబాద్ బీరన్న స్వామి దేవాలయంలో మహిళలు పెద్ద ఎత్తున ఆటపాటలతో గౌరమ్మ తల్లిని కొలుచుకుంటూ పాటలు పాడారు. ఈ సందర్భంగా 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, పాడి ఆకట్టుకున్నారు. తమ కుల దైవమైన శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో కురుమ కులస్తుల మహిళలు బతుకమ్మ ఆటపాటలతో ఆడుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇట్టి బతుకమ్మ వేడుకలలో కురుమ సంఘం నాయకులు కోరే కృష్ణ, మిర్యాల కుమారస్వామి, మండల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com